## వైభవంగా మూలకంటేశ్వరదేవి విగ్రహప్రతిష్ఠ..!



శ్రీ మూలకంఠేశ్వర దేవి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి, వైకాపా పార్టీ ఇన్చార్జ్ ఈరలక్కప్ప

మడకశిర టౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త,

మూలకంఠేశ్వర దేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠన అంగరంగ వైభవంగా శుక్రవారం వైభవంగా జరిగింది, అమ్మవారి పూజకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, వైసిపి పార్టీ ఇంచార్జ్ ఈరలక్కప్ప, రాష్ట్ర వక్కలిగ అనుబంధ సంఘం నాయకుడు రంగేగౌడ్‌లతోసహ రెండుపార్టీల నాయకులు,కార్యకర్తలు శ్రీ మూలకంఠేశ్వర దేవి విగ్రహ ప్రతిష్టాపనలో హాజరయ్యారు. అమ్మవారికి వేదపండితుల మంతోచ్ఛరణలతో పూజలు జరుగుతున్నాయి. అనంతరం అన్నసమారాధనలో భక్తులు ప్రజలు, టిడిపిపార్టీనాయకులు, మండలకన్వీనర్ లక్ష్మీనారాయణ, వైసిపి పార్టీ మల్లికార్జున ఖేశషు,తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

అగళి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

శనివారం మడకశిరలో జరిగే జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి కోరారు. దాదాపు 50 కంపెనీలు హాజరవుతాయని 2000 ఉద్యోగాలు వస్తాయని పదవ తరగతి ఇంటర్ డిగ్రీ ఐటిఐ ఎంబీఏ లాంటి కోర్సులు చదివిన నిరుద్యోగ యువతీ యువకులు మధుగిరి రోడ్డు న్యూ ఎమ్మెల్యే క్వాటర్స్ కు హాజరు కావాలని. ఈ మేళ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. 15వ తేదీ శనివారం ఈ మేళా నిర్వహిస్తామని తెలిపారు.

## కోత విధించిన బియ్యం వెంటనే ఇవ్వాలి..!

### వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి,

మడకశిర టౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి

ప్రభుత్వం చౌక ధాన్య దుకాణాల ద్వారా ఇస్తున్నటు వంటి బియ్యం కోటాలో దాదాపు 25 శాతం ఈ నెలలో కోత విధించారు. కోత విధించిన బియ్యాన్ని వెంటనే సరఫరా చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన వాటిని ఇవ్వకుండా గాలికి వదిలేసి ప్రజలకు కష్టాలకు గురిచేస్తూ ఇవ్వవలసిన బియ్యం ఇతర వస్తువులు కోత విధించడం సరికాదని అన్నారు. అదేవిధంగా కార్డుదారులకు ఇవ్వవలసిన కందిపప్పు కూడా ఇవ్వడం లేదు. గర్భిణీ స్త్రీలు పిల్లలు బాలింతలు పౌష్టికాహారంలో అందించడంలో భాగమైన కందిపప్పు నూనె కూడా సరఫరా చేయలేదు, అయితే ఆన్లైన్లో సరఫరా చేసినట్లు నమోదు చేశారు ప్రభుత్వం వెంటనే స్పందించి కోత విధించిన బియ్యం కందిపప్పు నూనె ఇతర సరుకులను వెంటనే సరఫరా చేసి పేదలను న్యాయం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా దామోదర్ సంజీవయ్య జయంతి వేడుకలు

బత్తలపల్లి, ఫిబ్రవరి14 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్యకు నివాళులర్పిస్తున్న దృశ్యం

రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో దామోదర సంజీవయ్య చిత్రపటానికి ఎంపీడీవో నరసింహనాయుడు, కార్యాలయ పరిపాలన అధికారి శ్రీనివాసులు, ఈఓఆర్డి క్రిష్టప్ప,ఏపీవో ఆదెప్ప తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో సాధారణ దళిత కుటుంబంలో జన్మించి కర్నూలు, అనంతపురంలలో విద్యాభ్యాసం చేశారన్నారు. గుమస్తా ఉద్యోగం నుండి జీవితాన్ని ప్రారంభించిన విద్యావంతుడు అంచలంచెలుగా రాజకీయాలలోకి ప్రవేశించి ఆంధ్రప్రదేశ్ రెండవ,తొలి దళిత ముఖ్యమంత్రి అయ్యారని కొనియాడారు. నాటి హయాంలో చేసిన సేవలు,ప్రవేశపెట్టిన పథకాలు, నిరుపేదల జీవితాలలో వెలుగు నింపిన అనేక అంశాల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,డిస్ట్రిక్ట్ అంబుడ్స్ మెన్ శివారెడ్డి,ఈసీ నాగార్జున,కంప్యూటర్ ఆపరేటర్ నాగార్జున,ఫీల్డ్ అసిస్టెంట్లు కొండేటి సోమశేఖరనాయుడు తదితరులున్నారు.

## 17 లక్షలు నిధులు మంజూరు చేయడంతో దళిత నాయకులు హర్షం

అమరాపురం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

అమరాపురం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం, డిజిటల్‌లైబ్రరీ నిర్మాణమునకుగాను మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెస్‌రాజు, రాష్ట్రటిడిపి ఉపాధ్యక్షులు మడకశిర నియోజకవర్గం ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామిలకృషితో 17లక్షలరూపాయలు పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి ఎంపీ గ్రాంట్ క్రింద నిధులు మంజూరు చేయడం జరిగిందని దళిత నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమరాపురం అంబేద్కర్ స్మృతి వనం నిర్మాణమునకు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడానికి కృషి చేయడం ద్వారా ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్సీతోపాటు ఎంపీకి ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేయడంతోపాటు శుక్రవారం ప్రత్యేకసమావేశాన్ని ఏర్పాటుచేసి మీకృషి అంబేద్కర్ ఆశయాలకు ఆదర్శమని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువక సంఘం సభ్యులు దళిత సంఘాల సభ్యులతో పాటు వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న దళిత నాయకులు కార్యకర్తలు కలిసి వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆర్ జయ కుమార్ ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బి టీ చెన్నప్ప, మాజీ సర్పంచ్ శకనప్ప, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,మాజీ సర్పంచ్ నిద్రగట్ట హనుమంతరాయ, మండల నాయకులు నాగరాజు,కుమార్, నారాయణప్ప, తిప్పేస్వామి, జెకె నరసింహమూర్తి,కెంచప్ప, మాజీ ఎంపీటీసీ లింగరాజు, నాగరాజు, తిప్పేస్వామి, రాజు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన అంబేద్కర్ యువకసంఘం నాయకులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వరుని హుండీ లెక్కింపు ద్వారా 2 లక్షల ఆదాయం

అమరాపురం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండల పరిధిలో హేమావతి హెంజరు సిద్దేశ్వర స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపును దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ సమక్షంలో దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు, దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హుండి లెక్కింపుద్వారా 2 లక్షల 12 వేలు ఆదాయం వచ్చినట్లు దీన్ని బ్యాంకులో జమ చేసినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్ స్వామి, రామచంద్రప్ప ,ఎంపీటీసీ ఓంకార్ స్వామి, టిడిపి పంచాయతీ కన్వీనర్ తిప్పజ్జ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సామాజిక తనిఖీలు...

ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఉపాధి హామీ నిధుల ద్వారా 2023-2024 ఆర్థిక సంవత్సరములో చేపట్టిన వివిధ రకాల పనులకు సంభదించి మండల పరిధిలోని అన్ని గ్రామాల సందర్శించి సామాజిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు వేతనాల క్రింద 9.95 కోట్లు అలాగే మెటీరియల్ ద్వారా చేసిన వాటికి 2.70 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని ఇందులో ప్రధానంగా పండ్ల తోటల పెంపకం, నీటి నిల్వ కోసం ఫారం పాండ్స్, డగ్ అవుట్ పాండ్స్, ట్రెంచ్లు, పంట కాలువలు వివిధ శాఖలైన పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, శిగి మరియు శీలీతి ద్వారా సీసీ రోడ్లు, డ్రైన్స్, సచివాలయ భవనాలు, కాంపౌండ్ గోడలు, తీగి రోడ్ల నిర్మాణం జరిగిన వాటిపై సోషల్ ఆడిట్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని సర్పంచ్లు,ఎంపీటీసీలు మరియు జడ్పీటీసీ లతో పాటు స్థానిక నాయకులు హాజరు కావాలని కోరారు.

## దిగుబడి అంచనా వేసేందుకే పంట కోత ప్రయోగాలు

బత్తలపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



కంది పంటలో దిగుబడి అంచనా వేస్తున్న అధికారులు

రైతులు సాగుచేసిన కంది పంటలో పంటల దిగుబడి అంచనా కొరకే పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్నట్లు ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మీనరసింహాశర్మ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఈదుల ముష్టురు గ్రామంలో ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మీనరసింహాశర్మ పర్యవేక్షణలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు.గ్రామంలోని 1002ఏ సర్వేనంబర్లో లక్ష్మీనారాయణచౌదరి సాగుచేసిన కందిపంటలో పంటకోత ప్రయోగాలు నిర్వహించగా 760 గ్రాముల దిగుబడి వచ్చినట్టు తెలిపారు.ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మీనరసింహాశర్మ పర్యవేక్షణలో విఏఏ నికిత కుమారి దిగుబడి అంచనా వేశారు.ఏఈఓ ఉపేందర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ మండల కోఆర్డినేటర్ మంజునాథ,మహేష్ తదితరులతోపాటు రైతులు పురుషోత్తం,బాబావలి, సత్యనారాయణ, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ, మండల కన్వీనర్‌ల ఆధ్వర్యంలో బిజెపి భారీ బైక్ ర్యాలీ

తాడిమర్రి ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)



ధర్మవరం ఆత్మీయ సమ్మేళనానికి ర్యాలీగా బయలుదేరిన బిజెపి నాయకులు

ధర్మవరం మార్కెట్ యార్డులో శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి ఆత్మీయ సమ్మేళనానికి మండలం నుండి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీతో తరలి వెళ్లారు. స్థానిక వీరభద్రయ్య స్వామి ఆలయం వద్దనుండి బైక్ ర్యాలీ ప్రారంభించి నియోజకవర్గంలోని ప్యాదిండి మీదుగా మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీ నిర్వహించారు. మోడీ, అమిత్‌షా నాయకత్వంవర్ధిల్లాలి సత్య కుమార్ యాదవ్ నాయకత్వం వర్ధిల్లాలి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ గంగులకుంట గోపాల్ రెడ్డి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ లు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా జిల్లాలో నూతనంగా ఎంపికైన జిల్లా అధ్యక్షులు మరియు మండల అధ్యక్షులు జిల్లా పదాధికారులకు సన్మాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. బైక్ ర్యాలీలో పెద్ద ఎత్తునమండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 15 నుండి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

అగళి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఫిబ్రవరి 15 నుండి 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు అగళి మోడల్ కాలేజీ నందు పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ జాఫర్ తెలిపారు పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## మండల పరిషత్ నిధులు ఖర్చు చేయండి

### ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి

పెనుకొండ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి

మండల పరిషత్‌కు మంజూరైన నిధులను ఖర్చు చేయడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని మండలానికి నిధులు త్వరగా ఆయా ఎంపీటీసీలకు కేటాయించాలని ఎంపీపీ గీతా రామ్ మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గీతా రామ మోహన్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది సంబంధిత నిధులతోమండలంలోని నాగలూరు మావటూరు గుట్టూరు గ్రామాలలోని ఎస్సీ కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని అమె అధికారులకు సూచించారు. సమావేశంలో తహసిల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ మండలంలో త్వరలో భూముల రీసర్వే ప్రారంభిస్తున్నారు మండల పరిధిలో 22ఏ క్రింద ఉన్న భూములను పరిశీలించడం జరుగుతున్నది అన్నారు అదేవిధంగా ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణంలో రెండు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు మహిళల పేరున మంజూరు చేస్తామన్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకు వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన ఇంటి పట్టాల ను పరిశీలించి అనర్హులైన వారి పట్టాలను రద్దు చేయడం జరుగుతుందన్నారు ఎంపీడీవో నరేష్ కృష్ణ మాట్లాడుతూ మండల పరిధిలో గ్రామాలలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సచివాలయాల పంచాయతీ కార్యదర్శులు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ రామాంజనేయులుఏపీవో జయమ్మ ఎంఈఓ సుధాకర్ ఎంపీటీసీలు సర్పంచులు పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం సంజీవయ్య జయంతి వేడుకలు

గుత్తి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య తొలి దళిత ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలు హర్షనీయమని వక్తలు పేర్కొన్నారు. స్థానిక పెన్షనర్ల కార్యాలయంలో శుక్రవారం సంజీవయ్య 104వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు అబూబకర్, పుల్లయ్యబాబు, రామ్మోహన్, నారాయణరెడ్డి, షెక్షావలి, శామ్యూల్, గోవిందప్ప, నారాయణశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా గురు సిద్ధావధూతలవారి రథోత్సవం

### - భగళాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు - భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయాలు





తెల్లవారుజామున రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం , ప్రత్యేక పూజలు నిర్వహించిన గురుసిద్దావదూతల మూలవిరాట్

ఉరవకొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో వెలిసిన గురు సిద్దావధూతల వారి రథోత్సవం స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం మాఘశుద్ధ విదియ శుక్రవారం తెల్లవారుజామున అత్యంత వైభవంగా జరిగింది. గత నెల 12వ తేది నుండి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి జెండా ప్రతిష్టాపన, భగళాముఖీ అమ్మవారిపూజ, నంది కోలాటములతో గంగనీటి ఊరేగింపు, ఆలూరు గురుసిద్దేశ్వరసా ్వముల వారి జీవ సమాధి నుండి తీర్థమును తీసుకొచ్చిన అనంతరం శుక్రవారం తెల్లవారుజామున రథోత్సవం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గురుమహాలింగప్పస్వామివారు ఆధ్వర్యంలో భవిశత్తును తెలిపే కార్ణీకం చెప్పే కార్యక్రమం జరిగింది. అనంతరం భగళాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ భక్తులు బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామివారికి సమర్పించి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరాంజినేయులు, ఎంపీపీ యం. యం.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

**ఈ ఏడాది రైతాంగానికి అనుకూలమైన వాతావరణం :** ఈ ఏడాది రైతాంగానికి అనుకూలమైన వాతావరణం ఉంటుందని గురు మహాలింగప్ప తెలిపారు. రథోత్సవం అనంతరం ఆయన ఆలయంలో భవిష్యవాణి (కార్ణీకం) తెలిపారు. ఎర్రనేలలు, నల్లరేగడి నేలల్లో పంటలు బాగుంటాయని, రూపాయికు 60 పైసల పంట ఎవరి అదృష్టం కొద్ది బాగా పండుతుందన్నారు. పంటలకు చీడపీడలు, రోగాల బాధలు ఉన్నా పంటలు బాగా పండి గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. దేశానికి దైవ సేవ ఎంతో అవసరమని చెప్పారు. మనుషులకు రోగాల భయం, బాధలు ఉంటాయని, ఎర్ర ధాన్యం బాగుంటుందని, కొన్నిచోట్ల అతివృష్టి, కొన్నిచోట్ల అనావృష్టి, 25 రోజులపాటు బెట్ట పరిస్థితులు ఉంటాయని కార్ణీకం చెప్పారు.

## 19, 20 తేదీల్లో మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు

### - పోస్టర్లు విడుదల చేసిన యూనియన్ నాయకులు



మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభల పోస్టర్లను విడుదల చేస్తున్న మీటర్ రీడర్స్

ఉరవకొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఈనెల 19, 20 తేదీల్లో విజయవాడలో జరిగే మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర కోశాధికారి రమేష్‌బాబు, విద్యుత్‌శాఖ ఉరవకొండ సబ్ డివిజన్ నాయకులు సత్యనారాయణ, బషీర్, పవన్, మల్లికార్జున తదితరులు పిలుపునిచ్చారు. శుక్రవారం వారు పట్టణంలో రాష్ట్ర మహాసభల పోస్టర్లను విడుదల చేసి విద్యుత్‌శాఖ ఏఈ, డీఈఈ కార్యాలయాలకు అతికించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ సంస్థలోని ఏస్‌పిడిసిఎల్, సిపిడిసిఎల్, ఇపిడిసిఎల్ పరిధిలో దాదాపు 4వేద మంది విద్యుత్ మీటర్ రీడర్స్ గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. రోజు ఇంటింటికి వెళ్లి కరెంటు రీడింగ్‌తీసి వినియోగదారులకు ఇవ్వడంతోపాటు సంస్థకు ప్రజలకు మధ్య వారధులుగా పని చేస్తున్నారన్నారు. విద్యుత్ సంస్థలనే నమ్ముకొని ఎప్పటికైనా సంస్థలోనే ఉద్యోగ భద్రత దొరుకుతుందని ఆశతో పని చేస్తున్నామన్నారు. ఒక్కొక్క సర్వీసుకు కేవలం 3.60 పైసలు పీస్ రేటుతో నెలకు 6వేల నుండి 10వేలలోపు వేతనంతో పనిచేస్తున్నామన్నారు. చాలీచాలని వేతనాలతో జీవనం గడుపుతూ ఏనాటినా సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలని యాజమాన్యం, ప్రభుత్వంపై వివిధ రూపాలలో ఒత్తిడి తెస్తూ విద్యుత్ మీటర్ రీడర్ యూనియన్ పనిచేస్తున్నదన్నారు. రాబోవు కాలంలో మీటర్ రీడర్ల ఉద్యోగ భద్రత కోసం భవిష్యత్తు కార్యాచరణ నిర్ణయించేందుకు రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతోందన్నారు. మహాసభలకు మీటర్ రీడర్స్ పెద్దఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

## దగాపడ్డ ప్రతి ఒక్కరికీ అండగా ఉంటా

### - మాజీ ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ మాట్లాడుతున్న దృశ్యం

అమలుకు సాధ్యంకాని హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అవినీతి అక్రమాలపై నిరంతరంగా పోరాటం చేస్తామని వైకాపా కార్యకర్తలు అధైర్యపడవద్దని మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్‌లో వున్న ఆయన శుక్రవారం నియోజకవర్గానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో శివారు ప్రాంతంలోని బాచుపల్లి బాటసుంకులమ్మ దేవస్థానం వద్ద పార్టీ పట్టణ కన్వీనర్ క్రషర్ మధునాదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. తదుపరి భారీ కాన్వాయ్‌తో గుత్తి పట్టణానికి చేరుకున్నారు. అనంతరంనగాంధీచౌక్ వద్ద ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దగా పడిన ప్రతి ఒక్కరికి తాను అండగా వుంటానని పేర్కొన్నారు. అధికారం కోసం కూటమి నాయకులు అమలు కాని హామీలు ఇచ్చారని ప్రస్తుతం ఆర్థిక లోటు అంటూ నంగనాచి కబుర్లు చెబుతున్నారని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. సూపర్ సిక్స్ పథకాలంటూ హామీలు గుప్పించారని అయితే ఇప్పటి దాకా వాటిని అమలు చేయలేక మీన మేషాలు లెక్కబెడుతున్నారని ఆయన విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వమే సుస్థిరపాలన అందిస్తుందని ఆయన ఉద్ఘాటించారు. వేలాది మంది పార్టీ కార్యకర్తలు నియోజకవర్గం వ్యాప్తంగా తరలిరావడంతో పట్టణం జనసంద్రంగా మారింది. ఫలితంగా దాదాపు గంటసేపు ట్రాఫిక్ స్తంభించింది. తదుపరి ఆయన గుంతకల్లుకు భారీ కాన్వాయ్‌తో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి శివరామిరెడ్డి, గుత్తి మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, గుంతకల్లు వైస్‌చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, మాజీ సర్పంచు హుస్సేన్‌పీరా, ఎంపిపి విశాలాక్షి, మాజీ ఏఎంసి చైర్మన్లు చెన్నకేశవరెడ్డి, దేవేంద్రప్ప, సునీలయాదవ్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, జింకల రామాంజనేయులు, ఎద్దుల శంకర్, సివి రంగారెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, బ్రహ్మేంద్రకుమార్, రాజశేఖర్‌రెడ్డి, బింగి బాబు, సోమిరెడ్డి, పాటిల్ జయరామిరెడ్డి, గోవిందనాయక్, కౌన్సిలర్లు సుబ్బయ్య, వరదరాజులు, మైనుద్దీన్, సులోచన, రంగస్వామి, నజీర్, రమణ, కొత్తపేట రాము, బేతాపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



భారీగా హాజరైన వైకాపా శ్రేణులు

## విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

బుక్కపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

బుక్కపట్నంలోని జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థులకు ఉచితంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ చేతుల మీదుగా విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో డీఈవో కిష్టప్ప, ఫిరోజ్ బేగం, హెచ్ఎం, ఆప్తమాలజిస్ట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని అందులో భాగంగా ఈరోజు జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించుచున్నామని తెలిపారు కంటి అద్దాలను ఉచితంగా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రిలిమినరి ఎగ్జామినేషన్లో దాదాపు జిల్లాలో 4000 మంది విద్యార్థులకు కంటి అద్దాలు ఇవ్వాలని ఆంత్రోపాలజిస్టులు సూచించారని, ఈ కార్యక్రమంతో చదువులో చాలా పెద్ద మార్పు వస్తుందన్నారు. మొహమాటంతో చాలామంది కళ్ళజోళ్ళు వేసుకునేందుకు ఆలోచన చేస్తారని, అలాంటి ఆలోచన చేయరాదని, ఇది మన ఆరోగ్యానికి, భవిష్యత్తుకు సంబంధించిన విషయమని, డాక్టర్ లు చెప్పిన విధంగా మొహమాటం లేకుండా కళ్ళజోళ్ళు ధరించాలని, ఏదైనా సమస్య వస్తే ఆ సమస్యను సరి చేసుకునే మార్గాలు ఉన్నాయని, వాటిని తెలుసుకొని మనం ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు కళ్లజోళ్ళు తప్పనిసరిగా ఉపయోగించుకునేలా చూడాలని, వాటి వాడకం గురించి తెలియజేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఇక్కడున్న చెట్లు వాటిని నామకరణంతో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని హెచ్ఎం ఆదేశించారు. అనంతరం నూ న్యూట్రిన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పండుగలా కులదేవత శ్రీరేణుక ఎల్లమ్మదేవి ఆలయం వార్షికోత్సవ వేడుకలు

గోరంట్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



సుందరంగా ముస్తాబైన మూలవిరాట్టు



వేడుకలకు హాజరైన ప్రముఖులు

గోరంట్ల మండల ఈడిగ, గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పులేరు రోడ్డులోని నాగులబావి వద్ద నూతనంగా నిర్మించిన శ్రీరేణుక ఎల్లమ్మదేవి ఆలయం మొదటి వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. మొదటి వార్షికోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమాలను నాగేంద్రప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఉదయం గంగపూజ, పుణ్య ఆవాచనము, కలశస్థాపన, నవగ్రహ రక్షాబంధన కార్యక్రమం, ప్రధాన దేవత అవగాహన అభిషేకం, యాగశాల, ఆరాధన నవగ్రహదేవతలు, దేవతా హోమం, పూర్ణాహుతి, కుష్మాండబలి, దేవి దర్శనం, అలంకరణ, మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం, అన్నప్రసాద వితరణ గావించారు. అలాగే గోరంట్ల పట్టణ పురవీధుల గుండా సాయంత్రం శ్రీరేణుక ఎల్లమ్మదేవిమాతను వెండి రథంపై ప్రత్యేకంగా అలంకరించి మంగళవాయిద్యాలతో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఈడిగ, గౌడ సంఘం పెద్దలు జి.రామకృష్ణప్ప, పుల్లారెడ్డి, మంగేష్, పూలకుంట రామ్మూర్తి, గిరిశేఖర్, కిరణ్, లక్ష్మీపతి, కులబంధువులు, బంధుమిత్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. గోరంట్ల శ్రీరేణుక ఎల్లమ్మదేవి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆలయ సేవా సమితి సభ్యులు గిరిధర్‌గౌడ్, ఇవి రంగప్ప, రిటైర్డ్ ఉపాధ్యాయులు శంకర్‌నారాయణ, పాలసముద్రం నారాయణప్ప, కొండాపురం వేణుగోపాల్, కొండాపురం టీచర్ రామకృష్ణ, టీచర్ వెంకటేశ్వర్లు, టీచర్ నాగేంద్ర, సాయిప్రశాంత్, కృష్ణ టైలర్, కుళ్లాయిస్వామి, ఆనంద్‌రామ్, ఇ.టైలర్ ప్రకాష్, జయకుమార్, శ్రీనివాసులు, కళ్యాణ్, బూదిలి రవి, కుమార్, విజయ్, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఆనంద్‌రెడ్డి

### -సేవా కార్యక్రమాల గురించి సిఎంకు వితరణ



సేవా కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరిస్తున్న ఆనంద్‌రెడ్డి

గుంతకల్లు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు ఆనంద్‌రెడ్డి వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసినట్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. లోకేష్ అభిమాన సంఘం తరుపున దేశవ్యాప్తంగా చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని సిఎం మెచ్చుకున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలకు ప్రభుత్వం కూడా సహాయ సహకారాలు అందిస్తుందని సిఎం చంద్రబాబు హామీ ఇచ్చినట్లు ఆనంద్‌రెడ్డి తెలిపారు.

## మహాత్మా జ్యోతిరావు గురుకుల పాఠశాలకు ఆర్వో ప్లాంట్ వితరణ..!

మడకశిర టౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న సాహితి గగన్ ట్రస్ట్ ప్రతాపరెడ్డి స్వామీలు

మండలంలోని గుండుమల గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే బిసి గురుకుల పాఠశాల విద్యార్థులకు సాహితీగగన్ మహల్ ట్రస్ట్, వకీలు ప్రతాప్ రెడ్డి ఆర్బిఐ రిటైర్డ్ రీజనల్ మేనేజర్ ఎస్ఎన్ఎం, స్వామి ఆధ్వర్యంలో ముత్తుట్ ఫైనాన్స్ సంస్థ దాతృత్వం చూపుతూ పరిశుద్ధ త్రాగునీరు విద్యార్థులకు అందించుటకై వెయ్యి లీటర్ల ఆర్వో ప్లాంట్ విరాళంగా అందించారు, ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు ఆర్వో ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వకీలు ప్రతాప్ రెడ్డి , ఎస్ఎన్ఎం. స్వామి, ముత్తుట్ ఫైనాన్స్ రీజనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ మడకశిర ముత్తుట్ ఫైనాన్స్ మేనేజర్ దినేష్ పాల్గొని విజయవంతం చేశారు, ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ: సమాజ సేవ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులలో స్ఫూర్తి ని నింపారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఫణీంద్ర సాగర్, విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది దాతలు, అతిధులకు ధన్యవాదములు తెలిపారు.

## బీసీ బాలల వసతిగృహాన్ని ఆకస్మిక తనిఖీ

అగళి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



రికార్డులను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ అగళి బీసీ బాలల వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వార్డెన్ భాషకు తెలిపారు.

## రాకెట్లలో లింగ వివక్షత నిర్మూలనపై అవగాహన

**- వివిధ అంశాలను వివరించిన హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్‌వైజర్**

ఉరవకొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో శుక్రవారం రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రజలకు లింగ వివక్షత నిర్మూలన, పీసీ పీఎన్‌డీటీ చట్టం, బేటీ బచావో-బేటి పడావో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్ శేఖర్ మాట్లాడుతూ లింగ వివక్షత సరికాదని, ఆడ, మగ ఇద్దరూ సమానమేనన్నారు. వివక్ష అనేది కుటుంబం నుండే మొదలై సమాజానికి వ్యాప్తి చెందుతుంది కనుక మార్పు కుటుంబం నుండే మొదలు కావాలన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణ హత్యలు చట్టరీత్యా నేరమని ఇందుకు జరిమానాతోపాటు జైలుశిక్ష తప్పదన్నారు. పెళ్లీడు రాకముందే పెళ్లిళ్లు చేసి వారి జీవితాలను నాశనం చేయవద్దని ఇది చట్టరీత్యా నేరమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ ముకుందర్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళాకు విశేష స్పందన

ఉరవకొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ అధ్యక్షతన కళాశాల జవహర్ నాలెడ్జ్ కేంద్రం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన కనిపి ంచింది. జాబ్ మేళాకు వివిధ ప్రాంతాల నుండి నిరుద్యోగులు, కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 96 మంది హాజరుకాగా గ్రీన్ టెక్ కంపెనీ 17 మందిని, లోకల్ సర్వీసెస్ మొబైల్ యాప్ కంపెనీ 9 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆసక్తిగల అంశాల్లో నైపుణ్యం పెంచుకుంటే ఉద్యోగ అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా॥అయ్యన్న, జేకేసీ సమన్వయకర్త ఎస్.నారాయణస్వామి, జేకేసీ మెంటర్ కె.పి.నాగేంద్రగౌడ్, స్కిల్ డెవలప్‌మెంట్ సమన్వయకర్త జయలక్ష్మి, తెలుగు అధ్యాపకులు ఎం.పరమేష్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడపొద్దు

**- అవగాహన కార్యక్రమంలో ఎంవీఐ ఎన్.వి.రాజాబాబు**

ఉరవకొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మద్యం తాగి, అతివేగంగా వాహనాలు నడపవద్దని గుంతకల్లు ఎంవీఐ ఎన్.వి.రాజాబాబు సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్స వాల్లో భాగంగా శుక్రవారం ఉరవకొండ పట్టణంలో ఉరవకొండ యుపీఎస్ ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించి స్థానిక కవితా హోటల్ సర్కిల్‌లో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంవీఐ ఎన్.వి.రాజాబాబు మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక రూ రోడ్డు నియమ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణీకులతో వాహనాలు నడపవద్దని అది అత్యంత ప్రమాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్య స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాలి

**ఎంపీపీ వరలక్ష్మి ఈశ్వరయ్య, జడ్పిటిసి చంద్రకుమార్**

అనంతపురం రూరల్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం.

దామోదరం సంజీవయ్య స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాలని ఎంపీపీ వరలక్ష్మి ఈశ్వరయ్య, జెడ్పిటిసి చంద్ర కుమార్, ఎంపీడీవో దివాకర్ పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104 వ జయంతి ఉత్సవాన్ని శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు అధికారులు దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పుష్పాంజలులు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అత్యున్నత వ్యక్తిత్వం, ఉన్నత విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య అందరికీ ఆదర్శప్రాయులన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రాష్ట్ర ప్రప్రథమ దళిత ముఖ్యమంత్రిగా జాతికి చేసిన సేవలను కొనియాడారు. నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన సంజీవయ్య తన అసమాన ప్రతిభతో ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని చెప్పారు. అయినప్పటికీ నీతికి, నిజాయితీకి, నిరాడంబర జీవితానికి మారుపేరుగా మారి ఆదర్శప్రాయులుగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో కార్మికశాఖ, విద్యాశాఖలో పలు సంస్కరణలు చేసి, రూపొందించిన చట్టాలు వివిధ వర్గాలకు ఎనలేని మేలు చేశాయన్నారు. నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత దామోదరం సంజీవయ్య ఆనాడు అనేక సంక్షేమ పథకాలు సంస్కరణలు తెచ్చి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసులు, సీనియర్,జూనియర్అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జయంతి

**- చిత్రపటంవద్ద నివాళులర్పించిన ఎంపీడీఓ, సిబ్బంది**



రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ బి.వి.రవికుమార్ తదితరులు

ఉరవకొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దివంగత దామోదరం సంజీవయ్య 104 జయంతిను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ బి.వి.రవికుమార్ దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలకు నాంది పలికి పేదలకు భూములు పంచి అనేక సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో శంకర్, వజ్రకరూరు ఈఓఆర్డీ దామోదర్‌రెడ్డి, ఉపాధిహామీ ఏపీఓ విమల సిబ్బంది పాల్గొన్నారు.

## కౌలు రైతు సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

**- హాజరైన జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి**



కౌలు రైతు సంఘం సమావేశం దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని మోపిడి గ్రామంలో శుక్రవారం కౌలు రైతులతో నిర్వహించిన సమావేశంలో కౌలు రైతు సంఘం గ్రామ కమిటీను ఎన్నుకున్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సంఘం మోపిడి గ్రామ కమిటీ అధ్యక్షులుగా బి.సుంకన్న, ఉపాధ్యక్షులుగా ఆంజినేయులు, కార్యదర్శిగా బి.ఇరుపన్న, సహాయ కార్యదర్శిగా బి.ఎర్రమ్మ, కార్యవర్గ సభ్యులుగా సుధాకర్, ఓబులేసు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి మాట్లాడుతూ రైతులందరికీ సీసీఆర్ గుర్తింపు కార్డులు, పూచికత్తు లేకుండా బ్యాంకుల్లో రుణాలు, పంటల కొనగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు పెద్దముష్టూరు వెంకటేశులు, స్థానిక నాయకులు బి.రవి, బి.మురళి, వి.వీరాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాంగ కళ్యాణ మండపం నూతన కార్యవర్గం ఏర్పాటు

**- త్వరలో పెద్ద చౌడేశ్వరి ఆలయంలో ప్రమాణ స్వీకారం**



కళ్యాణ మండపంలో జరిగిన కార్యవర్గ ఎన్నిక సమావేశం

ఉరవకొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



నూతన కార్యవర్గ బాధ్యులు

పట్టణంలోని రామలింగ చౌడేశ్వరిదేవి దేవాంగ కళ్యాణ మండపం పూర్తి కార్యవర్గం ఏర్పాటైంది. వివరాలను కమిటీ శుక్రవారం ప్రకటించింది. అధ్యక్షులుగా కటికం మల్లేష్, ఉపాధ్యక్షులుగా రెడ్డి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా దొనపర్తి ప్రతాప్, సహాయ కార్యదర్శిగా నిమ్మల ప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా ఉట్టి నాగరాజు, కొత్త మురళీకృష్ణ, ఉట్టి ధనుంజయ, కోశాధికారిగా కొత్త దామోదర్, ఉపకోశాధికారిగా సాదుశ్రీనివాసులు ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా చిట్టాశ్రీధర్, కొమ్మసానిబాలచంద్ర, మిడతలవిశ్వనాథ్, యం.సి. నాగభూషణ, మిడతలచంద్రమౌళి, మిడతలవసంతశ్రీధర్, నున్నా రంగనాయకులు, రెడ్డిఆంజనేయులు, గౌరవ సలహాదారులుగా రెడ్డి ఏకాంబరం, చంగలరామాంజినేయులు, ఆర్.సి.ప్రసాద్, నున్నాబాలాజీ, కొత్త జయసింహ ప్రసాద్ ఎన్నికయ్యారు. వీరితోపాటు కార్యవర్గ సభ్యులుగా మిడతల సూరజ్‌బాబు, చిట్టా రఘు, చంగల చలపతి, ఉట్టి నారాయణస్వామి, లక్కా నరేష్, పోసా సూరి, నున్నా సురేష్, చంగల సంజీవ, చంగల మోహన్, పోసా రమేష్, మోక్తం రాము, జొన్నా శేఖర్, రంగం సుధాకర్, ముక్తాపురం శివకుమార్ ఎన్నికయ్యారు. త్వరలోనే పెద్ద చౌడేశ్వరి ఆలయంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరుగుతుందని కమిటీ తెలిపింది.

## అన్నదమ్ముల ఇళ్లలో చోరీ

బత్తలపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న ఎస్ఐ సోమశేఖర్

ఇంటికి తాళాలు వేసి కుటుంబ సమేతంగా. శుభకార్యానికి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్లల్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం బత్తలపల్లికిచెందిన కోటిచంద్రమోహన్, కోటినాగరాజులు ఇరువురూ అన్నదమ్ములు వారి సమీపబంధువులకు చెందిన పెళ్లి గార్లదిన్నెమండలం కోటంకసమీపంలోని గుంటికింద సుబ్రమణ్యంస్వామి ఆలయంలో శుక్రవారం జరుగుతోంది. అక్కడికి వారు ఇరువురూ ఇంటికి తాళాలు వేసుకుని కుటుంభ సభ్యులతో కలిసి వెళ్లారు. ఇదే అదనుగా భావించిన గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్లల్లోకి చొరబడ్డారు. చంద్రమోహన్ ఇంట్లో జత కమ్మలు, నాగరాజు ఇంట్లో చిన్నఉంగరం ఒకటి, మహిళఉంగరంఒకటి, రూ.2వేలునగదును ఎత్తుకెళ్లారు. ఇంటితాళాలు బాతురూంలోనూ, పాలక్యానులో పెట్టడంతో దొంగలకు శ్రమలేకుండా ఇంట్లోకి ప్రవేశించారు. పెళ్లినుంచి వచ్చినవారికి ఇంటి తాళాలు తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి ఇంట్లో పరిశీలించగా దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ సోమశేఖర్ తమసిబ్బందితో సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. స్థానికులతో సమాచారం సేకరించారు. కేసునమోదుచేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గడ్డివాముకు నిప్పు పెట్టిన దుండగులు..

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:



ఉదయం కాలి బూడిదైన గడ్డివాము.

గుమ్మఘట్ట మండల పరిధిలోని 75వీరాపురం గ్రామంలో గురువారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు గడ్డివాముకు నిప్పు పెట్టడంతో పశుగ్రాసం మొత్తం అగ్నికి ఆహుతైంది. పశుగ్రాసం అగ్నిఆహుతవుతున్న సమయంలో గ్రామ ప్రజలు అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ ద్వారా సమాచారం అందించారం అందించాలని ప్రయత్నించినా ఫలితం మాత్రం శూన్యమని గ్రామస్థులు వాపోయారు. గడ్డివామి పూర్తిగా ఖాళీ బూడియిందని, దాదాపు రెండు లక్షల విలువగల గడ్డివాము కలిపోయి నష్టం జరిగిందని బాధిత రైతు ఆంజినేయులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు పశువులు, 30మేకలు వాటిని మేపడానికిఎలాఅని ఆరైతు దిగులుచెందుతూకన్నీరు మున్నీరయ్యారు. ప్రభుత్వం ఆ రైతును ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఒకేషనల్ ప్రయోగ ప్రాక్టికల్స్ పరీక్షలు....

కణేకల్లు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఆంజినేయులు

కణేకల్లు గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఫిబ్రవరి నెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఇంటర్ సెకెండ్ విద్యార్థులకు మరియు ఒకేషనల్ ఫస్ట్ సెకెండ్ విద్యార్థులకు ప్రయోగ ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించబననని కళాశాల ప్రిన్సిపాల్ ఆంజినేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మరియు మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మరియు గురుకుల కళాశాల విద్యార్థులు అందరూ ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. ఈ పరీక్షలకు ఉదయం 9 గంటల నఉండి 12 గంటల వరకు మరియు మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించబడున్నారు. ఈ పరీక్షలకు హాజరు అవుతున్న విద్యార్థులు మొత్తం 165మంది జనరల్ విద్యార్థులు మరియు 57ఒకేషనల్ విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. ప్రయోగ పరీక్ష కేంద్రానికి విద్యార్థులు అరగంట ముందు హాజరుకావాలని తెలిపారు. అలాగే 16వ తేదీ నాడు ఆదివారం కూడా ప్రయోగ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. అలాగే ఈ పరీక్షలు మొత్తం సిసి కెమెరాలు మధ్యలో నిర్వహించబడునని తెలిపారు. ప్రస్తుతానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## శివ స్వాముల వారి ఊరేగింపు కార్యక్రమం

కణేకల్లు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:



గ్రామోత్సవం నిర్వహిస్తున్న శివ స్వాములు

కణేకల్లు మండల పరిధిలోని బ్రహ్మసముద్రం గ్రామంలోన శివ స్వాముల ఆధ్వర్యంలో శ్రీ భవాని శంకర్ ఆలయంలో తెల్లవారుజామున శివ స్వాములుగా శ్రీ భవాని శంకర్ విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కార్యక్రమం సందర్భంగా శ్రీ శివ స్వాములు శుక్రవారం రోజున అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ శివపార్వతుల పట్టమును ఉంచి రథం మీద ఊరేగింపును శ్రీ శివ స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో శివ స్వాములు అఘోరాలను తలపించేలా స్వాములు వాళ్లంతా బైడిదనఉు పూసుకొని అఘోర స్వాముల వల్లే శివ సాధువులు కనిపించారు. స్వామి వారికి ఊరేగింపు కార్యక్రమాన్ని బ్రహ్మసముద్రం గ్రామంలోని పురవీధుల గుండా రథం మీద శ్రీశైల మల్లన్న పాటలతో శివ స్వాములు ఆటపాటలతో నృత్యాలతో గ్రామములో రంగురంగుల కాంతులతో నడుమ భక్తులందరూ ఆనందోత్సవాలు నడుమ మునిగితేలారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో స్వామి గోవింద, గురుస్వామి వెంకటేశులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శివ స్వాములు, గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

## వైసిపి నేత కొండ్రెడ్డిపల్లి వెంకటరామిరెడ్డి ఆకస్మిక మృతి

**- పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించిన చరణ్‌రెడ్డి, మండల నాయకులు**

గోరంట్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మృతి చెందిన వైసిపి నేత (ఫైల్‌ఫోటో)



నివాళులు అర్పిస్తున్న చరణ్‌రెడ్డి, తదితరులు

మండల వైసిపి నేత కొండ్రెడ్డిపల్లి వెంకటరామిరెడ్డి శుక్రవారం అకాలమరణం పొందారు. సమాచారం తెలుసుకున్న వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఉషశ్రీ భర్త వైసిపి సీనియర్ నాయకులు చరణ్‌రెడ్డి మండల నాయకులతో కలిసి కొండ్రెడ్డిపల్లికి చేరుకుని వెంకటరామిరెడ్డి భౌతికదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెంకటరామిరెడ్డి మరణం పార్టీకి తీరనిలోటన్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి, పట్టణ కన్వీనర్, జిల్లా అధికారప్రతినిధి మేదర శంకర, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి రఘురామిరెడ్డి, మాజీ ఎంపిటిసి గంగిరెడ్డి, గంగంపల్లి సిరగం బయపరెడ్డి, కొత్తబయన్నపల్లి ఈశ్వర, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై ఉద్యమం

గుత్తి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రభుత్వం ప్రకటించిన మేరకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని, కార్మికులు, కర్షకుల సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఆర్అండ్‌బిలో శుక్రవారం సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారంపై దశల వారిగా ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ నెల 17న సోమవారం రెవెన్యూ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ కార్యదర్శులు నిర్మల, రామదాసు, మల్లికార్జున, నాయకులు షఫీ, రేవతి, కవిత, మహబూబ్‌బీ, తదితరులు పాల్గొన్నారు.

## తూముచెర్ల 104 వైద్య సేవలు

కనగానపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని శుక్రవారం తూముచెర్ల గ్రామంలో 104 వాహనం ద్వారా షుగరు, బిపి ఉన్నవారికి వైద్య పరీక్షలు చేసి అలాగే జ్వరం, దగ్గు బాధపడుతున్న వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ల్ హెచ్ పి కె .పావన, ఏఎన్ఎం కాంతమ్మ ఎం పి హెచ్ ఏ రాజశేఖర్ రెడ్డి 104 పైలెట్ బాలగొండ నాగేంద్ర, డాటా ఎంట్రీ ఆపరేటర్ రేఖా నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలి

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**

గుంతకల్లు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. శుక్రవారం గుంతకల్లుకు వచ్చిన సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ 11 ఏళ్లుగా పెండింగ్‌లో వున్న అగ్రిగోల్డ్ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. దీంతో లక్షలాది మంది బాధితులు రోడ్డున పడ్డారన్నారు. బాధితుల కోసం 900 కోట్లు విడుదల చేస్తామని గత ప్రభుత్వం మాట తప్పిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వమైనా అగ్రిగోల్డ్ ఆస్తులపై దృష్టి సారించి బాధితులను ఆదుకోవాలన్నారు. అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున అసెంబ్లీ సమావేశాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని ఆయన పేర్కొన్నారు.

## రైతులకు బ్యాంకు నోటీసులు జారీ

**రైతు సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి ఆగ్రహం**

పావగడ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

పావగడ తాలూకాలోని రైతులు పంటలు పండక పండిన పంటలకు గిట్టుబాటు ధర లభించక అప్పుల ఊబి లో కూరుకుపోయారని ఇటువంటి పరిస్థితులలో పావగడలోని కే జీ బీ మరియు కర్ణాటక బ్యాంకు మేనేజర్ లు రైతులకు నోటీసులు ఇచ్చి పంట ఋణాలను చెల్లించాలని లేకుంటే కోర్టుకు వేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు బ్యాంకు మేనేజర్ లు ఆర్బిఐ, ప్రభుత్వ నిబంధనలను కూడా లెక్కచేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు కేజీబీ, కర్ణాటక బ్యాంకు సిబ్బందితో చర్చించి రైతులకు న్యాయం చేయాలని అంతేగాక తాలూకాలో ఆకస్మికంగా మంటలు రేగి అక్కడక్కడ పండ్లతోటలు అగ్నికిఆహుతి అయినాయని వాటిని పరిశీలించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని రైతు సంఘం తాలూకా అధ్యక్షులు నరసింహారెడ్డి తహశీల్దార్ వరదరాజు కు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు ఉన్నారు.

## ఘనంగా దామోదర సంజీవయ్య జయంతి

గుడిబండ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:



నివాళులు అర్పిస్తున్న అధికారులు

ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోధర సంజీవయ్య 104 వ జయంతిని మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దామోధరం సంజీవయ్య చిత్రపటానికి ఎంపిడిఓ గంగాధర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దామోదరం సంజీవయ్య నీతి నిజాయితీ, నిరాడంబర జీవితం,రాజకీయ ప్రస్థానం,సుపరిపాలన దక్షతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి నాగరాజు నాయక్,సర్పంచ్ డియల్ యంజారేగౌడ్, పంచాయతీ కార్యదర్శులు ప్రకాష్ రాజావర్ధన్, వీఆర్వో శివమ్మ, మహిళా కానిస్టేబుల్,దేవిబాయ్, వెల్ఫేర్ అసిస్టెంట్లు గోవిందప్ప,రూపకళ తదితరులు పాల్గొన్నారు.

## బిసి వసతి గృహాన్ని సందర్శించిన అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి

గుడిబండ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:



విచారణ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో ఉన్న బిసి బాలుర వసతి గృహాన్ని పెనుకొండ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి గంగాధర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిసి బాలుర వసతి గృహంలో మెనూ ప్రకారం భోజనం అడిగిన విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించి విద్యార్థి పై చేయి చేసుకున్న వర్కర్ ఘటనపై స్పందించిన బిసి వెల్ఫేర్ అధికారి గంగాధర్ బిసి వసతి గృహాన్ని సందర్శించి ఘటనపై విచారణ జరిపారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ జరిగిన ఘటనపై విచారణ చేశామని, విద్యార్థుల పట్ల వర్కర్ దురుసుగా ప్రవర్తించినట్లు తేలిందని, అతనిపై తప్పకుండా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వార్డెన్ కు సూచించినట్లు తెలిపారు.

## కుక్కల దాడిలో 40 గొర్రె పిల్లలు మృతి

**రూ రెండు లక్షల రూపాయలు నష్టం**

కనగానపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



కుక్కల దాడిలో చనిపోయిన గొర్రె పిల్లలు

మండల కేంద్రానికి చెందిన గొర్రెల కాపరి పూజారి తిక్క బీరన్న కు చెందిన 40 గొర్రె పిల్లలు కుక్కల దాడిలో మృతి చెందాయి. గ్రామస్తులు బాధితుడు వివరాల మేరకు పూజారి తిక్క బీరన్న బీసీ హాస్టల్ దగ్గర్లో ఓ రైతు పొలంలో గొర్రె పిల్లల కోసం కంచె ఏర్పాటు చేశాడు. గొర్రెలు మేపేందుకు కాపరి వెళ్ళగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఊరి కుక్కలు కంచె లోపలికి చొరబడి 40 గొర్రె పిల్లలను కొరికి చంపేశాయి. గొర్రెల కాపరికి రెండు లక్షల రూపాయలు నష్టం వాటిల్లింది ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల కాపరి పూజారి తిక్క బీరన్న వాపోయాడు.

## నూతన మండల అధ్యక్షులు చైతన్యంతో పనిచేయండి

**ధర్మవరంలో గోరంట్ల బిజెపి అధ్యక్షులు లక్ష్మీనారాయణ ను సన్మానించిన..మంత్రి సత్యకుమార్**

గోరంట్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న మంత్రి.

బీజేపీ గోరంట్ల మండల నూతన అధ్యక్షులు గా బాధ్యతలు చేపట్టిన బోయ లక్ష్మీ నారాయణ ను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శుక్రవారం ధర్మవరం లో ఏర్పాటు చేసిన సమావేశం లో సన్మానించారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి నూతన మండల అధ్యక్షులు గా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి గ్రామ స్థాయిలో మండల స్థాయిలో బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ పార్టీ నీ బలోపేతం చేయాలని మండల అధ్యక్షులకు సూచించారు, అలాగే మంత్రి నూతన అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ నియోజకవర్గ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

